గోవింద రాజు శతకము

శ్రీరస్తు.
శుభమస్తు, అవిఘ్నమస్తు.

శ్రీ

గోవిందరాజశతకము.



ఇయ్యది
బొబ్బిలి పురవాస్తవ్యులగు
బ్రహ్మశ్రీ
పంతులవేదమూర్తిశాస్త్రులవారిచే
రచియింపబడియె.

రెండవకూర్పు 500 ప్రతులు.

కాకినాడ
[illegible] ముద్రాక్షరశాలయందు ముద్రితము.
[illegible]

పీఠిక.

శ్రీకరపంతులాన్వయ సు ♦ శీతలధాముడ వేదమూర్తి నా
మాకలితుండ శ్రీహరి ప ♦ దాంబుజసేవకవృత్తి చిత్తుడన్
ప్రాకట సత్కవిత్వ పరి ♦ పాటివిలాస వివేకధుర్యుడన్
యీకరణిం జెలంగితిని ♦ యింపుగ గొబ్బిలి రాజధానిలో॥

చ॥ పురములయా శ్రేష్ఠపల్లెలును ♦ పుణ్యతలంబులు జూచిచూచియి
ద్ధవర కాకినాడపురి ♦ దాపున శ్రీజగనాథ పట్టణం
బరుదుగ గాంచినంత విబు ♦ ధాలయభూజమనంగనొప్పు ను
సిరసినపోతు భూసురకుల ♦ దీపుని సాపజితేక్షుచాపునిన్॥ 2

సీ॥ శ్రీ తాలేఖ్య సతతము ♦ సీ సఖ్య
నమితకథలేఖ్య సత్కవి ♦ తా మాఖ్య
సలక్షు గోవిందరాజా మ ♦ హాసమాఖ్య
బాపురేకం సరసస ♦ ల్లాపవాక్య॥ 3

క॥ కనినాదగు వృత్తాంతము .
వినుపింపగ నతడువినుచు ♦ వేడుకపడుచున్
కనికరము మొలకలెత్తగ
ననుకంపా హృదయుడగుట ♦ నపుడిట్లంటెన్॥ 4

మ॥ సరసాశ్రీసరచక్రవర్తివని నీ ♦ సాన్నిధ్యముం జేరి శ్రీ
కరమానాదగు కార్యమంతయును వే ♦ గన్పట్టుగా జెప్ప స
త్కరుణాపూరితసత్కటాక్ష విలస ♦ త్కౌతూహలంబొప్ప మ
స్థిరసమ్మాన్యతనన్ను జూచియనియెన్ ♦ ధీరప్రచారంబునన్॥ 5

ఉ॥ పండితవర్య మీరిటుల ♦ బల్మరుగుందగనేల తావకా
ఖండల సన్మనోరథము ♦ కంజదళాక్షు కృపారసాంచితో
ద్దండకటాక్షవీక్షణల ♦ తత్ఫలసిద్ధి వహింతు్రమీరు ది
జ్మండలిపండితుల్ కవులు ♦ మాటికిమాటికి బ్రస్తుతింపగన్॥ 6

చ॥ అనియిటులన్ బ్రసన్నత ప్ర ♦ హర్షమునన్మదిదోచ బల్కనే
ననితరసంతసంబు నర ♦ సాంచితమాధురి వాగ్విలాసతన్
గవనొకగీతపద్య శత ♦ కంబురచించి తదంకితంబుగా
మనసురసోచితంబగుడు ♦ మాన్యత జేసెదనంచు బల్కగా॥ 7

గీ॥ కడుముదంబంది కర్పూర ♦ విడియమొసగ
నట్టి విడియంబుకరమున ♦ బట్టి పిదప
గంటలో గీతశతకంబు ♦ గాగ గూర్చి
విమలగోవింద భక్తుగో ♦ విందరాజు
కంకితముగాగ జేసితి ♦ ఖ్యాతిగాను॥ 8

చ॥ కవివరులార యీకవిత ♦ గన్నుడు దోసము లెంచుకంత యి
బ్భువిమధువందు నల్పులకు ♦ బోదిగ బోయక ద్రాగురీతిగా
దవిలిమదీయసత్కవిత ♦ తాదృశరీతి గ్రహింపుడంచు నే
బ్రవిమలమానసంబునను ♦ బ్రార్థన జేసెదనిద్ధరాతలిన్॥ 9

సీ॥ బహుళపదార్థ సం ♦ భవభూతి భవభూతి
చండదుష్కవిజన ♦ దండి దండి
భవ్యసత్కవి పద్మ ♦ భారవి భారవిభావి
మహితయశోమాఘ్య ♦ మాఘుమాఘు

శ్రితపండితావన ♦ శ్రీనాథు శ్రీనాథు
చారుపదార్థాళి ♦ చోరుచోరు
ఉరుకుకవిఫణీంద్ర ♦ భృఙ్మయూరు మయూరు
తతకలి తాకాళీ ♦ దాసుదాసు

గీ॥ సన్నుతులొనర్తు భక్తిప్ర ♦ సన్నహృదిని
కలితమధుర చమత్క్రియా ♦ లలితమహిత
సరస చాతుర్యధుర్య ప్ర ♦ చారవిమల
మంజువాగ్గుంభనలొసంగి ♦ మనుచుకొరకు॥ 10

ఉ॥ వాగనుశాస సద్విబుధ ♦ వందితతిక్కన నెఱ్ఱనాఖ్యు నా
యాగమపార దృక్సమన ♦ సార్చితపాదు పరాశరాత్మజుం
డ్యోగి విదాంవరప్రథమ ♦ యోగినినాకు తనూజు నిత్యమా
భోగరసోరువాక్యలప్ర ♦ పూర్ణతకై మదిలో భజించెదన్ ॥ 11

గీ॥ పరపదార్థాప హృతితను ♦ ప్రబలుచుంట
భవ్యవిశ్రమ స్థానంబు ♦ బడయకుంట
లలితపద గమనంబున ♦ వెలయకుంట
కుకవులనుయన్న నేలయూ ♦ కుకవులట్లు॥ 12

వ॥ ఇవ్విధంబున నిష్టదేవతా నమస్కారంబును, శిష్టసుకవి జనతా పురస్కారంబును, కుకవి బహు తిరస్కారంబునుజేసి యే
తత్కృతిపతి వంశానుక్రమణం బభివర్ణించెద॥ 13

నళసం॥ర మార్గశీర్ష
బ ౧౩ శుక్రవారం
జగన్నాథపురం.

ఇట్లు,
సుకవిజనవిధేయుఁడు,
పంతుల వేదమూర్తిశాస్త్రి.



కృతిపతివంశానుక్రమణిక

ఉ॥ వాసిగభారతంబనెడు • పంచమవేదమునందుమౌనిరా
డ్వ్యాసునిచేరచింపబడె • నగ్నికులోద్భవ క్షత్రియాన్వయం
భాసుచరిత్రులీధరణి • నంచితకీర్తివదాన్యశీలులై
భూసురసత్కవిప్రకర • పోషణులై జలగున్ మహోన్నతిన్॥

ఉ॥ అట్టిపవిత్రవంశమగు • యగ్నికులోద్భవ క్షత్రియాన్వయం
బిట్టుల భూతలిన్వెలిగె • నింద్రకృపాలలితైకదృష్టులన్
బుట్టుచు లక్ష్మిచేనెప్రుడు • పూర్ణమనోరథకాములౌచు ని
ట్టట్టనరానికీర్తిమహి • మాతిశయంబగు తత్కులంబునన్॥

చ॥ వరరఘువంశసంభవుల • వార్యపరాక్రమ దానకీర్తిసు
స్థిరులయియెట్లు భాసిలిరొ • ధీరజనస్తవ పౌరుషేయు లి
ద్ధరరఘువంశసంభవులు • దారతదగ్నికులైకక్షత్రియో
త్కరములలంబునన్నుతులు • గాంచిరి విష్ణుపదానురక్తులై॥

కం॥ అందునసుందరనందన
చందనభూజంబురీతి ♦ జలగుచులక్ష్మీ
నందనుఁడై రుచిరాకృతి
నందవు యప్పలనృశింహ ♦ నాయుడుదనరెన్॥

క॥ ఆయప్పలనృసింహాము
నాయుడుసజ్జనవిధేయ ♦ నాయుండై కీ
ర్త్యాయుతకాయుండై కవి
గేయుండై దాననిపుణ ♦ కేళిచతురతన్॥

చ॥ ఘనరఘువంశమంతయు బ్రి ♦ కాశిలఁజేయఁగఁబుట్టినట్టిరా
ముఁన కెనయౌచునెంతయుఁబ్ర ♦ మోదితసద్విబుధాళియౌచువెం
పునశివధర్మధారియయి ♦ బొల్పుగరామన యప్పలాఖ్య నా
యునకుజనించెకీర్తిమహి ♦ మోజ్వలదానవిలాససంపదన్॥

క॥ ధరరామనాఖ్య నాయుడు
పరిమళితదిగంత కీర్తి ♦ పరివృతుఁ డగుచున్
నిరుపమ కల్యాణగుణా
కరుఁడై సద్దానమహిమ ♦ కనకగిరి యనన్॥

క॥ మానవతీ జానకితా
మానవతీయగుచు సిటుల ♦ మహిఁదగెనన స
న్మానముతోఁపగ రామన
మానితముగ బెండ్లియాడె ♦ మహి గామాక్షిన్॥

శా॥ ఆకామాక్షి మనోహరాంగికి రస ♦ ద్వ్యాపారచాతుర్య వి
ద్యాకౌశల్యమనీషిసంస్తవన రా ♦ మాఖ్యుండు గాంచెన్మహా

లోకాతీత యశఃకలాధిపతులఁ ♦ లోకస్తవాధిక్య స్వ
ర్లోకాలోక మహీజదానరతు ల♦న్యోల్యలిం గనెన్నుతురిలఁ॥

క॥ ఆనందను లందరిలో
నానందన కల్పమనగ ♦ నానందముచే
తానంద మతిశయిల్లగ
వేనందు జగత్ప్రతిత్వ ♦ విమలాఖ్యదగఁ॥

గీ॥ ఆ జగన్నాథనాముండు ♦ యఖిలజనులు
వినుతులొనరింప నఖిల ల ♦ క్షణకదంబ
శ్రీరమాంబను బెండ్లాడు ♦ శ్రీప్రణియుస
లక్ష్మమాంబను బెండ్లాడె ♦ లలితగతుల॥

క॥ వారల గర్భమహాంబుధి
వారిజవరవైరి యనగ ♦ వసుదేవ యశో
దారమణులకు శౌరియన
కూరిమి జనియించెనిచట ♦ గోవిందాఖ్యఁ॥

సీ॥ ఎవ్వానితాత యం ♦ హీనాన్నదాన వి
ఖ్యాతిచే సంతోష ♦ కలితుడుండొ
యెవ్వాని జనకుండు ♦ నివ్వటిల్లగ మహా
కన్యాప్రదాన ప్ర ♦ కాశుడుండొ
యెవ్వాని పెదతండ్రి ♦ తెలమి నిద్ధాత్రిని
యురుదానకల్పక ♦ స్ఫూర్తులుండొ
యెవ్వాని కులవార్ధి ♦ నిందు ప్రబోధులై
యేప్రపితామహు ♦ ల్వ్యాసగుచుండొ

గీ॥ అట్టి రఘుకులగోత్ర మ । హాబ్ధిపూర్ణ
చంద్రు డతులిత సద్గుణ । సాంద్రుడగుచు
దీనచాతక పోషిత । మౌనఘనుఁడు
యవని గోవిందరాజు వి । ఖ్యాతిఁదనరె॥

కం॥ ఆ గోవిందులరాజు మ
హాగోవిందాఖ్య నెప్పు । నభిమతి గనినా
నాగోవింద సమావృతు
డై గోవిందార్చనముల । నవని జెలంగెన్॥

ఉ॥ ఇందునిభాశ్యఁ జారుమతి । నెందును రూపవతీలలామ వి
ద్వందిత మంగమాంబను వి । వాహముగాఁ గైకొంచు మించి గో
విందులరాజు సింగసుత । బ్రీతి కరగ్రహణం బొనర్చి గో
విందునిరీతి జెన్నుసగె । బ్రేమరసోన్నత బూరితాత్ముఁడై॥

కం॥ పుత్త్రికలిద్దరు మఱియుం
బుత్త్రుం డొకరుండు గలుగ । భూసురనాద
స్తోత్త్రంబులు మిగుల కులప
విత్త్రుండగుచుం జెలంగె । విశ్రుతమహిమచేఁ॥



శ్రీరస్తు.

గోవిందరాజశతకము.

శ్రీగిరిజాంకపీఠకవ ♦ సించి పయస్సును గ్రోలుచుఁ జటా
[illegible]గనిరూఢ చంద్రికల ♦ భాస్వదనూన సితాంబుజంబుగా
నేగమకించితొండమున ♦ వేడ్కలొనర్చుచుముద్దుగుల్కునా
నాగముఖుండుసత్కృపన ♦ నారతమీకృతి భర్త బ్రోవుతఁ॥

గీ॥ శ్రీరమాధవభక్తి వి ♦ శేషహృదయ
కల్పతరుదాన విజ్ఞేయ ♦ కవినుగేయ
పండితవిధేయ సద్రుచి ♦ భవ్యకాయ
సవ్యరాధేయ గోవింద ♦ నామధేయ॥ 1

తారహీర శతార శ ♦ తారహార
కుందఘనసార ఘనసార ♦ చందనేందు
పుండరీక రుగ్ధవళితా ♦ జాండకీర్తి
సవ్యరాధేయ గోవింద ♦ నామధేయ॥ 2

శాంతజలనిధి కన్యాని ♦ శాంతధర్మ
వాసితస్వాంత సద్రూప ♦ వరజయంత
దాంత సత్యహరిశ్చంద్ర ♦ ధరణికాంత
నవ్యరాధేయ గోవింద ♦ నామధేయ॥ 3

భూరి విపహోతుయాన్వయ ♦ పూర్ణచంద్ర
అమితగుణసాంద్ర సత్కవి ♦ కుముదచంద్ర
భోగదేవేంద్ర సత్కలా ♦ భూషణేంద్ర। నవ్య॥ 4

ధైర్య సద్భూధరేంద్ర యు ♦ దారకరుణ
భూరిజలధీంద్ర సౌమ్య సం ♦ పూర్ణచంద్ర
పోషితకవీంద్ర సద్గుణ ♦ పూర్ణచంద్ర। నవ్య॥ 5

బంధుపద్మంబులకు హేళి ♦ భవ్యసాధుర
విభవశశిమాళి సద్గుణ ♦ సాంద్రదయాపాళి
సుకవిజనపాళి సంతత ♦ శుభగశాలి। నవ్య॥ 6

సుకవికవితా ప్రసంగస ♦ త్సుభగరంగ
సుందరానంగ సంతత ♦ చందనాంగ
సకల ఖలభంగ నిర్మల ♦ సరసగంగ। నవ్య॥ 7

భూరిధైర్య మహేంద్ర వి ♦ భూతిసాంద్ర
కీర్తిసచ్చంద్ర వైభవ ♦ కృతసురేంద్ర
భవ్యగుణతంద్ర విద్యాను ♦ బహుఫణీంద్ర। నవ్య॥ 8

కనకగర్భుండు నీకు దీ ♦ ర్ఘాయువొసగు
నంబుజాక్షుండు సంపత్క ♦ రంబునొసగు
చంద్రజూటుండు భూతివి ♦ స్తరతనొసగు। నవ్య॥ 9

దేవభూపతి భోగంబు ♦ దిరముగాను
వహ్ని తేజంబు సమవర్తి ♦ వరలుధర్మ
మార్గమీవృత నీకెప్డు ♦ మహితకరుణ । నవ్య॥ 10

నైరుతికృపాసంబున ♦ నభయంబు
వరుణుఁడెల్లెడ కృపయును ♦ ధరణిపైకు
నిచ్చిబ్రోవుత నిత్యంబు ♦ నిచ్చతోడ । నవ్య॥ 11

వాయుదేవుండు నారోగ్య ♦ వర్ధనంబు
ధనదుడెంతయు నవార్తి ♦ ఘనము లెలమి
కూర్మినీవృత వాంఛను ♦ కూలముగను । నవ్య॥ 12

మహిమనీశుండు సంపద ♦ మాన్యతయును
కమల సినాభుఁడెప్పుడు ♦ కమలనొసఁగి
బ్రోవుత శరీరబలంబున ♦ భావములర । నవ్య॥ 13

పూర్ణచంద్రుండు సత్కృపా పూర్ణమహిమ
దిష్ట సౌఖ్యంబులనునిచ్చి ♦ శిష్టవినుత
వగుమటంచును బ్రోవుత ♦ వసుధయందు । నవ్య॥ 14

శశిధరతనూజుఁడాసగుత ♦ సకలశాస్త్ర
వాగ్మికత్వంబు సురమంత్రి ♦ బహుళనీతి
కూర్మినీవృత వాంఛను ♦ కూలముగను । నవ్య॥ 15

శుక్రుడు దయారసంబున ♦ సూక్ష్మబుద్ధి
భూతనూజుండు మంగళ ♦ ఖ్యాతిగాను
సర్వకాలంబు బ్రోవుత ♦ నుర్వియందు । నవ్య॥ 16

సూర్యసంభవు డీవృత • వార్యమహిమ
సర్వ మారోగ్యలక్ష్మి ప్రి • శంసగరిమ
రాహువివృత శత్రువి ని • రాసనంబు। నవ్య॥ 17
ధరణి కేతువ యొసగునీ • ధైర్యలక్ష్మి
సుందరముకుంద చందార • విందయుగళి
సేవకుడవైన నీకెప్పు • క్షితితలము న। నవ్య॥ 18
క్షితిని లక్ష్మికటాక్ష సం • తతుల నతుల
గతుల నెఱపెడు యాసిరి • గరిత యొప్పుడు
మీకుసిరులిచ్చిప్రోవుత • లోకమలర । నవ్య॥ 19
అంగజారికి వామాంగ • సంగియైన
సర్వమంగళ మీకు న • ఖర్వసర్వ
మంగళావాప్తి నొడగూర్చి • మనుచుగాత ।నవ్య॥ 20
భారతీభామ చంద్రికా • భాసధామ
సకలవిద్యానిరూఢి చే • సన్నుతింప
మనుచు గావుత సత్కృపా • మహిమ నెపుడు।నవ్య॥ 21
నాదు కవితాలలామంబు • సిమసుగుణ
పాళిగను గొని వరియించె • జాలమేల
లీలగ్రహియించు యిదిమంచి • వేళసుమ్ము ।నవ్య॥ 22
మధురపద లలితంబును • మంజువాణి
మధుర గీతానమంచిత • మందయాన
లీలగైకొన యిదిమంచి • వేళసుమ్ము।నవ్య॥ 23

తారహారంబులరుతెను ♦ దారకాంతి
కొంతకాలంబునుండు నో ♦ క్కింతకాంతి
చారుకవితాశ్రిజంబిది ♦ శాశ్వతంబు।నవ్య॥ 24

వాసుభాసదు మలినంబు ♦ గూడ దొందు
ఖండితముగామయెప్పు డ ♦ ఖండితము గ
చారుకవితానుమాలిక ♦ శాశ్వతంబు।నవ్య॥ 25

పురములన్నియు సత్రిముల్ ♦ భోగభాగ్య
సతులు సంపదలెల్లను ♦ జరుగుగాని
చారుసత్కృతి ధరనిల్చు ♦ శాశ్వతముగ।నవ్య॥ 26

సప్తసంతానములలో ప్రి ♦ శస్తిగాంచి
లముగానిది ధాత్రిని ♦ గృతియెగాన
కీర్తిమత్కృత కృతిగొను ♦ ఖ్యాతిగాను।నవ్య॥ 27

చంద్రజూటుండు నిర్మల ♦ చంద్రభాతి
కలితసద్రుచి విష్ణుండు ♦ కౌస్తుభంబు
దాల్చురీతిని యీకృతి ♦ దాల్చుమిపుడ।నవ్య॥ 28

సకలమణిగణఖచిత ప్రి ♦ శస్తమైన
నవ్యభూషలు భువిభూష ♦ ణములుగావు
పొందుసత్కృతి శాశ్వత ♦ భూషణముగ।నవ్య॥ 29

భారతాది మహారాజ ♦ భవ్యకథలు
పుడమి శాశ్వతకీర్తిచే ♦ గనుబెడంగు
చతుర మత్కృతినొందుము ♦ శాశ్వతముగ।నవ్య॥ 30

పాలవెల్లిని జంద్రుండు ♦ జాలమెఱుగు
జారబుట్టిన రీతిగా ♦ తీరుగాను
భూరి పినపోతువంశాబ్ధి ♦ బుట్టితౌర।నవ్య॥ 31
మారుతీరును గేరుమీా ♦ సౌరు జార
భామలాత్మలగనుచు వి ♦ భ్రాంతినొంద
కలలయందును తమతమ ♦ కళలుజారు।నవ్య॥ 32
కల్పసూన గుచ్ఛంబుల ♦ గడునెసంగు
మధుకరావళిబోలెనీ ♦ మందిరమున
కవులపండితసమ్మర్ద ♦ కలకలంబు।నవ్య॥ 33
తెమ్మజములలోన గల్పవృ ♦ క్షంబుమాట్కి
సకలనక్షత్రములయందు ♦ జందురీతి
వెలయుచుందువు సత్కీర్తి ♦ వెలుగుచుండ।నవ్య॥ 34
భూధరంబులమేరువు ♦ పోల్కినెపుడు
సంద్రములయందు క్షీరస ♦ త్సంద్రమనగ
ధరణి భాసిల్లెదవువేడ్క ♦ ధర్మమూర్తి।నవ్య॥ 35
దీనులకు దండ్రిరీతిగా ♦ బూనియెపుడు
నన్న వస్త్రంబులనుబెట్టి ♦ యాదరమున
బెంచి బోషింతువెప్పుడు ♦ బెంపుమీార।నవ్య॥ 36
ధర్మమూలంబు శాఖలు ♦ ధరణిమిత్రు
లలఘుకీర్తిసువుష్పంబు ♦ లలరుచుండ
కల్పవృక్షంబువలెనీవు ♦ కడునెసగితి।నవ్య॥ 37

కవిమనోరథ మీడేర్చ • కల్పతరువు
యనుచు భూజనులెల్లను • వినుతిసేయ
భువినివేడ్కలు సలిపెదు • భూతిదనర।నవ్య॥ 38

ఎవ్వరేకార్యమునకెక్కు • నీప్సితముగ
బల్కుచుందురు వారికి • భవ్యవిభవ
మెపుడు నొడేర్చుచుందువు • యెలమిమీర।నవ్య॥ 39

ధీరవర్యులలోపల • ధీరతముడ
వతుల మతిమంత్రిలోపల • నలఘుతముడ
వనుచు జనులెల్ల నుతియింప • నలరుదుభళి।నవ్య॥ 40

తావకీయరసోచితో • దారఫణితి
గాదెమల్లాసి సత్యలిం • గంబుగారు
సతిమెుక్కిగట్టించె • జనులుబొగడ।నవ్య॥ 41

అందభూషించువారలు • గ్రిందునేగు
వారలనుజేయునుతుల నె • వ్వారలైన
నతినుతించెదునారలీ • యవనిగల్గ।నవ్య॥ 42

మున్ను బలిశిబిమూంధాత • ముఖ్యనృపుల
యలఘుదానవిలాసముల్ • బలుకవినమె
సరసత్వద్దానమహిమకు • సాటిగాదె।నవ్య॥ 43

జాతులందున గడపటి • జాతిమైన
నన్నుమన్ననుద్రుప్తిగా • నాదరమున
వేడ్కభుజియించి చనుచుంద్రు • వినుతులెసగ।నవ్య॥ 44

తావకీయయశంబను ♦ ధవళితాక్షి
గగనరంగస్థలంబున ♦ సొగసుమీర
విబుధులునుమెచ్చనాట్యంబు ♦ వేగజేయు।నవ్య॥ 45

దేహియనుమాటనెన్నడు ♦ దెలియప్రభళీ
దేహియన్ననునాస్తియనక ♦ దెలియవెప్పుము
దేహినాస్తులు లేవెందు ♦ దేటపడగ।నవ్య॥ 46

దానములయందు కన్యాప్ర ♦ దానమహిమ
మెక్కుడంచునుమదిలోన ♦ బెక్కుమార్లు
కవులునుతియింపజేతువు ♦ కడకతోడ।నవ్య॥ 47

అన్నమన్ననుపన్నంబు ♦ ననుదినంబు
వస్త్రమన్నను వస్త్రంబు ♦ వాంఛితములు
దీర్చివిలసిల్లుదుప్రభళీ ♦ తేజమెసగ।నవ్య॥ 48

ధర్మములయందహింసయు ♦ ధర్మమనుచు
వేదవాక్కులువినుచు వి ♦ వేకహృదయు
సీలతనుదాల్తువెప్పుడు ♦ జాలిగొనగ।నవ్య॥ 49

సర్వపౌరాణికకథా ప్ర ♦ సంగచతుర
వచనరచనావిలాసైక ♦ వదనకంజ
యుతుడనగుచును వెలసెను ♦ యుర్విలోన।నవ్య॥ 50

మూడుగుణములలోపల ♦ మోదమెసగ
సత్వసుగుణప్రధానత ♦ జలగికవులు
విబుధులునుతింపవెలసెదు ♦ విమలమతిని।నవ్య। 51

సకలజలధీంద్రకన్యకా ♦ చరణయుగ్మ
మంజుమంజీరనిక్వాణ ♦ రంజితమయి
నీదుసద్మంబు మంగళ ♦ నిలయమగును। నవ్య॥ 52
ప్రజలనెల్లను మామక ♦ ప్రజలటంచు
దలచిపోషింతు వెప్పుడు ♦ దగ్గిరీతి
ధవళితాజాండసత్కీర్తి ♦ ధర్మవర్తి। నవ్య॥ 53
శత్రులార్వురణచింతు ♦ వీత్రియాప
ధంబులోపల మొనటిదే ♦ దలతువెందు
నీచరిత్రంబు వాచామ ♦ గోచరంబు। నవ్య॥ 54
విశ్వకరువిశ్వరూపుని ♦ విశ్వమయుని
విశ్వనాథుని మనములో ♦ శాశ్వతముగ
దలచివర్తింతు వెప్పుడు ♦ ధైర్యరతివి। నవ్య॥ 55
కమలనాభునిసత్కృపా ♦ కలితమహిమ
నెందుసమలేనిలక్ష్మిచే ♦ కొందువెపుడు
భాగ్యశాలివినీవింక ♦ భవ్యమతివి। నవ్య॥ 56
చండకవులకుబంగారు ♦ కొండవీవ
పండితులకెల్లసురరాజ ♦ వనరుహంబ
వగుచు రాజిల్లెదవువేడ్క ♦ లతిశయిల్ల। నవ్య॥ 57
భూరిభవసాగరమునీద ♦ బుద్ధిదలచి
సత్యమనునోడచేగాని ♦ జనగవలద
టంచుమదినెంచిదాని గ్ర ♦ హించెదీవు। నవ్య॥ 58

తార్క్యకార్యప్రవీణ వి • లోకృఘనుడ
వతులచాతుర్యరతుడవు • వలగుధైర్య
నుతివి నవరసరసికతా • ప్రతిమగతివి। నవ్య॥ 59

దీనులెల్లరబాడగాంచి • వేననూన
కరుణనన్నంబుజీరయు • గడకనిచ్చి
తల్లివలెబోత్రుచెప్పదు • నుల్లమలర। నవ్య॥ 60

రతికిభారతీసతికెని • యతులస్థున
సతినిపెండ్లాడిపెంపుచే • సరసగతుల
కీర్తినిజలరేగుచుంటివి • యతిమహిమను। నవ్య॥ 61

విబుధపాళులునెప్పుడు • వెలసియుంట
సకలవిద్యాధరుల్గూడి • సరసనుంట
సురపతివనంగనొప్పెదు • శుభగగతుల। నవ్య॥ 62

ఘనముఘనముగవర్షించు • కరణినెపుడు
కనకధారలవర్షించి • కవిజనాళి
సశ్యములబోత్రుచెప్పదు • సరసగతుల। నవ్య॥ 63

నీదుభవనంబుమంగళ • నిలయమెపుడు
నీకుమారుండు మారుడై • నెరసిమెఱయు
నీదుభాగ్యంబువశమౌనె • యేరికైన। నవ్య॥ 64

చారుసుమనంబులనునెల్ల • తీరుగాను
వరుసనెప్డుగల్గుటచేత • వరవసంతు
రీతిరాజిల్లుచుందువు • యేతరిభళి। నవ్య॥ 65

రంగుసంపెంగజూడని ♦ భృంగమట్లు
పరులసతులనుజూడవు ♦ పరమధర్మ
మంచునీవెంచియాత్మలో ♦ నించుకైన। నవ్య॥ 66
దైవతములంచు గురువుల ♦ దలతువెఱుదు
ప్రాణపదమంచుమిత్రుల ♦ వార్యకరుణ
జూతువెవ్వపుడనులెల్ల ♦ చోద్యమంద। నవ్య॥ 67
లోకనుతుడవులోకేశ ♦ లోకపాల
లోకవర్యులపూజలు ♦ లోలతదగ
జేయుచుందువుభక్తిచే ♦ చిత్తమలర। నవ్య॥ 68
చందనముయిందుచంద్రికా ♦ చందమగుచు
నందమైయొప్పుహృదయార ♦ విందమెపుడు
నందనందనుభక్తుచే ♦ డెందమలర। నవ్య॥ 69
ఉదయకాలంబునను లేచి ♦ సదయహృదయు
వగుచుబీదలసాదల ♦ యాత్మలలర
నన్నపానంబులనుదృప్తి ♦ నెన్నబెనుదు। నవ్య॥ 70
సకలగుణములపోక్రికలై ♦ జగతినెగడు
దాతలకుమేటివైయొప్పు ♦ దనరుచుందు
వఖిలజగములుబదివేలు ♦ నభినుతింప। నవ్య॥ 71
ధవళనవనీతమెంతయు ♦ దనరుమెత్త
దనముదానికిమెత్తదై ♦ దనరుమాది
హాటకంబును నీయాత్మ ♦ వలయుమృదుత। నవ్య॥ 72

కల్పశాఖిసమానమై ♦ కడువెలుంగు
నీదుదక్షిణకరమెప్డు ♦ నిఖిలకవుల
సంతతామోదమైభువి ♦ జెలగుచుండు! నవ్య॥ 73

సారవర్ణకవ్యవహార ♦ భూరిలోక
చతురరచనావిశేషప్రి ♦ చారమహిత
మానసాంబుజవగుచును ♦ మనియెదెపుడు! నవ్య॥ 74

భూసురార్చనభక్తియు ♦ భూరిదేవ
పాదపూజానురక్తియు ♦ బరమపురుష
ధ్యానసంసక్తియునునీకు ♦ దగదెభువిని! నవ్య॥ 75

గోగణంబులబోషణ ♦ గోసురాది
దివ్యజనతోషణంబును ♦ ధీరమేయ
మధురభాషలనీవెప్డు ♦ మహినెగడెదు! నవ్య॥ 76

తావకీయగుణోద్వల్లి ♦ తనరుగగన
కాయమానంబుపైబ్రాకి ♦ కడునెసంగి
కీర్తిసత్ఫలరాజి ♦ స్ఫూర్తిగనియె! నవ్య॥ 77

ధనమువిద్యయువంశంబు ♦ ధవళకీర్తి
దానసౌజన్యసంపత్తి ♦ ధైర్యగరిమ
నీకెతగుగాకయితరుల ♦ కేడగలదె!నవ్య॥ 78

చెఱుకుబెల్లంబు శర్కర ♦ వరలుతేనె
మధురమైయుండుహాటికి ♦ మధురమగుచు
నీవచోవిలాసంబులు ♦ నెరయునెప్డు!నవ్య॥ 79

నీకృపారసంబించుక • నెరపినంత
వాడె కౌబేరుడగుచును • వన్నెకెక్కు
నెరపులక్ష్మీవిలాసంబు • నీదుచూపు।నవ్య॥ 80

తావకీయమనీషాప్తి • దలచునప్పుడు
శేషఫణిపతి సిగ్గున • శిరములొంచు
ఖలులుగనుగొన్నమాత్రాన • దలలువంపు।నవ్య॥ 81

సీ॥ నిరతాన్నదానని • ర్నిద్రమహాబలి
ధర్మనైపుణ్యత • ధర్మరాజు
రూపంబునకునిత్తు • చాపుండెయనవచ్చు
సత్యంబునకుహరి • శ్చంద్రన్నృపతి
దానంబునకుగర్ణ • దానాగ్రగణ్యుండు
సూక్ష్మబుద్ధికినల్ల • సురగురుండు
విష్ణుపదధ్యాన • విమలప్రహ్లాదుండు
భోగంబునకు సుర • భూవరుండు

గీ॥ కవిమనోరథసంసిద్ధి • కల్పతరువు
వనుచుభూజనులెల్లను • వినుతిసేయు
భూరిపినపోతువంశాబ్ధి • బుట్టితౌర।నవ్య॥ 82

సీ॥ నిరతాన్నసత్రముల్ • నిర్మించునిపుణత
విష్ణుపదధ్యాన • విమలుడగుట
రాజతంత్రక్షేమ • రచనలుగాంచుట
బ్రాహ్మణార్చనభక్తి • బరగగనుట

దిక్కెవ్వరును లేని ♦ దీనుల బ్రోచుట
తగ బంధుకోటి మ ♦ దంబుగనుట
నవరసరసికత ♦ నవమోహనాంగత
కవిమనోరథసిద్ధి ♦ గాంచుటయును

గీ॥ భువిని పినపోతువంశాబ్ధి ♦ పూర్ణశశివి
యనుచు భూజనులెల్లను ♦ యభినుతింప
నలఘు గోవిందభక్తి వి ♦ ఖ్యాతిగనెదు
నవ్యరాధేయగోవింద ♦ నామధేయ॥ 83

గీ॥ ధరణి బలిచక్రవర్తికు ♦ దాతయయ్యె
మాన్యుడైన శిబితనువ ♦ దాన్యుడయ్యె
తావకీయమహాదాన ♦ తతివెలుంగ। నవ్య॥ 84

పుణ్యతీర్థంబులందాను ♦ పుణ్యఫలము
వేయు గోదానములజేయు ♦ విమలఫలము
కలితకన్యాప్రదానంబు ♦ కలినగల్గు। నవ్య॥ 85

కవుల కెల్లను బెరటిలో ♦ కల్పకంబు
విబుధపాళికి దొడ్డిలో ♦ వేల్పుగిడ్డి
విధముననుదానమహిమచే ♦ వెలయుదుభళి।నవ్య॥ 86

తెలుపు మెఱుగులకోట ము ♦ త్యాలపేట
రతనములమూట నీలంపు ♦ రవలపీట
పాటమ్మి బొల్పసిసతి ♦ తేటమాట। నవ్య॥ 87

చారుమతులగు పార్వతీ ♦ సతులనంగ
పుత్త్రికా ద్వయమునువొక ♦ పుత్త్రునెలమి
గంటివిమనోరథంబు ♦ జేకొంటివిపుడు ।నవ్య॥ 88
బహుళసుతులను గూతుల ♦ బహుళధనము
బహుళ సంపదకీర్తియు ♦ బహుళముగను
యిందు శేఖరుడొసగెడ ♦ నిచ్చుగాత। నవ్య॥ 89
పసిడి కేదగి పూరెమ్మ ♦ పసిడిబొమ్మ
కళుకురతనంపుబొమ్మ చెం ♦ గల్వతెమ్మ
యిమ్మహింపినీదు సతికిస ♦ మమ్మబోంట్లు।నవ్య॥ 90
పుట్టినింటికి నెంతయు ♦ మెట్టినింటి
కఖిలగుణముల నెఱపుచు ♦ యబ్ధికన్య
నాగతావక యిల్లాలి ♦ యవనిదనరె। నవ్య॥ 91
శ్రీకుమారుడె యెంతయు ♦ శ్రీకుమారు
డై కనువిలసిల్లుచునుండె ♦ నాకుమారు
పోల్కి నీకుమారుడౌనరె ♦ పుడమియందు।నవ్య॥ 92
మనుజవర్యులు దొరలును ♦ మ్మదమెసంగ
గౌరవాదరణంబులు ♦ గడలుకొనగ
సన్నుతులుజేయుచుంద్రుని ♦ న్సభలయందు।నవ్య॥ 93
కమలజుడు రెండు కరములు ♦ గలుగజేసె
నీదు దాతృత్వమునకు న ♦ నేకకరము
లుండునట్లుగ జేయలే ♦ కునికిదగదు। నవ్య॥ 94

అవని నీకటాక్షముసిరి ♦ కాటపట్టు
కొమ్మ నీదగుకోపమ్ము ♦ కుటిలమనుజ
సహజలతికాల విత్రమై ♦ జలగునెపుడు। నవ్య॥ 95

అవని బద్మజవ్రాతలు ♦ న స్థిరములు
నీదు శాసనపత్రికల్ ♦ నెగడుచుండు
పుత్రపౌత్రాన్వయస్థిర ♦ భూతికాగ। నవ్య॥ 96

రసికజనులయ్యు ధనముచే ♦ రహితులగుచు
దనరుచుందురు ధనమున్న ♦ దనరుమాఢ్య
మిలనురసికత్వ దాతృత్వ ♦ మీవుగంటి। నవ్య॥ 97

ధనముగలిన మదముచే ♦ దనరిస్వకుల
కర్మరాహిత్యులగుదురు ♦ దుర్మతులిల
సిరులుగల్గియు హరిభక్తి ♦ మరువవెపుడు। నవ్య॥ 98

ధర్మములప్రోక సుగుణంపు ♦ దనగుమోక
వీకకల్యాణముల తావు ♦ వెలయు యీవు
లకను పోవ్రువై యుండుదు ♦ లలితగతుల। నవ్య॥ 99

పుణ్యజనముల పొమువని ♦ పురుషవరుడు
చక్రపీఠ నొనర్చని ♦ చల్లసిదొర
యనుచు భూజనులెల్లని ♦ న్నభిష్టుతింతురి। నవ్య॥ 100

నిరుపమానంద రసికత ♦ నెరయువాడ
వనుదినము నిత్యకల్యాణ ♦ మునను బచ్చ
తోరణమునను రంజిల్లు ♦ దొరవునీవు। నవ్య॥ 101

శాలివాహన శ । కాంచితవత్సరముల్గణింప ని
శవహ్ని దిగ్ధరణి । తాదృశసంఖ్యల నొప్పుచుండు సాం
ధమార్గశీర్షపర । పక్షమునన్సుకవుల్ నుతింపగా
భృగువాసరంబున శు । భంబుగనీశతకంబు జెప్పితిన్ ॥ 107

మేరువుముఖ్యభూధరుల । మేయసముద్రము లింద్రుడాది ది
క్పాలురమునిప్రతానము న । భోమణిముఖ్య నవగ్రహంబు లీ
ధారుణినెంత కాలము ము । దంబును బెంపునుగాంచుచుండ్రో యీ
కారచితప్రగీతశత । కాంచిత సత్కృతి త్వద్యశంబు వి
స్తారతర ప్రశంసమయి । తాదృశలీలలెసంగుగావుతన్ ॥ 108

సంపూర్ణము.

క॥ గోవిందరాజు పేరిట
గోవిందుని రీతిగాగ ♦ గోస్తలిలోనఁ
గోవిందు లిప్రవిందును 95
గోవిందు పదార్చనంబు ♦ గొనకొని చేసెఁ॥

సీ। త్రావకీయ మహోన్నత ♦ దానలక్ష్మి
కమలకీర్తి శితచ్ఛత్రి ♦ మగుచుబొల్చె 96
కలితసుగుణైకమణి గణ ♦ కామమెసగ
నవ్యరాధేయ గోవింద ♦ నామధేయ॥ 1[illegible]

చ॥ సరసుడవన్ననీవె భళి ♦ చక్కనివాడ వటన్ననీవె యి
ద్ధరసుగుణాంతరంగుడ వు ♦ దారవదాన్యుడవన్న నీవె సు
స్థిర కరుణాపరిదీప్తుడవు ♦ ధీరుడవన్నను నీవె నీకు నొం
డారుడు సమానమేతలప♦నుజ్జ్వలకీర్తి విలాససంపదఁ॥ 104

చ॥ సురుచిరమాధురీవచన ♦ సూచితమత్కవితామతల్లికా
నిరుపమకన్యకామణి వ ♦ రింపఁడునెవ్వరి జూడగోరది
ద్ధరరసికత్వ సత్వగుణ ♦ దానవనోరచనైక చాతురీ
వరు వరుగానిముందలచి♦ వచ్చెవరింపుముమాకునింపుగాఁ॥

క॥ నాచేత దగరచించిన 105
నీచరితం బెవరుజదువు ♦ నిజముగవినినఁ
నాచతురునకెంతయు దృ
గ్గోచరుడై మాధవుండు ♦ కోర్కెలనొసగుఁ॥ 106